http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 6 మే 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?

- మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు
- తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటి
- 'కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది
- మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్

పెద్దపల్లి

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్ ఎదురు ప్రశ్నించారు. 'కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా - మిగతా3లో

# ఎవరిమీద మీ సమరం?

## ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

- ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుం
- గత పాలకులు రూ. 8,500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారు
- ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం
- మనం పాలకులం కాదని సేవకులం
- ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరు
- ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు



హైదరాబాద్


ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వానికి వారు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో జీ అవార్డులు 2025 ఫంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?.. ఎందుకు మీ సమరం? గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అంటూ ఆర్టీసీ కార్మికులను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గత పాలకులు రూ. 8,500 కోట్లు - మిగతా3లో



## అప్పు ఇవ్వొద్దు

- పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్..
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ
- ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళు తోంది

## తెలంగాణలో పలు చోట్ల భూకంపం




- కొడిమ్యాలలో ఆరు సెకన్లపాటు.. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడు సెకన్లపాటు భూమి కంపించింది.
- రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూమి ప్రకంపనలు

హైదరాబాద్

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతతో సోమవారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూమి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. కొడిమ్యాలలో ఆరు సెకన్లపాటు.. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడు సెకన్లపాటు భూమి కంపించింది. అటు నిర్మల్ జిల్లాలోనూ భూప్రకంపనలు సృష్టించాయి. ఖానాపూర్, కడెం, జన్నారం, లక్సెట్టిపేటలో - మిగతా3లో



## భారత్‌కు అండగా ఉంటాం

- ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ కు పూర్తిగా సహకరిస్తామని హామీ
- ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందుకు తీసుకురావాలి

తెలంగాణలో ఐదురోజులు

## వానలు

- ఈ జిల్లాల్లో వడగండ్లు, పిడుగులు పడుతాయని ఐఎండీ హెచ్చరిక..!
- రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం
- ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ వానలు



హైదరాబాద్

తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్- మిగతా3లో



ప్రతీకారం తీర్చుకోవడానికి

## ప్లాన్ రెడీ

- ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు
- లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయి
- ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది
- పాకిస్తాన్ సైన్యం ఎల్ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది.
- ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి కీలక భేటీ

రాష్ట్రాల అభివృద్ధితోనే

# దేశం అభివృద్ధి

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది



- చీకటి ఉండే చోట వెలుగులు నింపాలి...
- భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది
- పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోంది
- రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారు
- ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడింది
- ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారు.
- వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

కొమురం భీం జిల్లా

తెలంగాణలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పర్యటిస్తున్నారు కొమురం భీం జిల్లా లోని కాగజ్‌నగర్‌లో రూ. 3,694 కోట్లతో ఐదు జాతీయ రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్ కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీతక్క ఎంపీలు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా - మిగతా3లో

ఉద్రిక్తతలు కొనసాగితే

## పాకిస్థాన్‌కే నష్టం

- మూడీస్ సర్వేలో వెల్లడి
- ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుంది.
- ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు
- పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయి



# కులగణనను వ్యతిరేకించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** కుల గణన నిర్వహించాలని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపడతామని ఇటీవల స్పష్టం చేసింది. కుల గణనకు సంబంధించి రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలు ఇది తమ విజయమని చెబుతున్నారు. అయితే 'సంవిధాన్ బచావో ర్యాలీ' సందర్భంగా కుల గణనను కేంద్రం జాప్యం చేయకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 15 (5) ను అమలు చేయాలని గత వారం అచిఅ సమావేశంలో చేసిన డిమాండ్లను లేవనెత్తాలని ంఎఅఅ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ విభాగాలను ఆదేశించారు.రాహుల్ గాంధీ చేసిన కృషి, పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు నిర్ణయం తీసుకుందని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలకు సూచించారు. కానీ గతంలో న్యాయ మంత్రిత్వ శాఖ కుల గణన చేపట్టాలని యూపీఏ హయాంలో సూచించగా అప్పటి కాంగ్రెస్ పార్టీ దాన్ని వ్యతిరేకించినట్లు సమాచారం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఆ సమయంలో సమగ్ర కుల గణనను నిర్వహించని కారణంగానే దేశంలో కీలకమైన డేటా అందుబాటులో లేకుండా పోయిందని ఆరోపణలు న్నాయి. కుల గణనతో ఇతర వెనుకబడిన తరగతులు , జనరల్ కేటగిరీతో సహా అన్ని కులాల జనాభా లెక్కలతో పాటు వారి ఆర్థిక స్థితిగతుల గురించి కీలకమైన సమాచారం లభిస్తుంది. కానీ కాంగ్రెస్ పలు రాజకీయ కారణాల వల్ల కుల గణనను విస్మరించింది.

**కుల గణనపై గతంలో కాంగ్రెస్..**

స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జనాభా లెక్కలు చేసింది. కానీ కుల జనాభా గణన డిమాండ్‌ను విస్మరించింది. దాంతో కులాల వారిగా జనాభాపై డేటా అందుబాటులో లేదు. పలు రాజకీయ, సామాజిక కారణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం, యూపీఏ ప్రభుత్వాలు కుల గణన చేటపట్టలేదని రిపోర్టులు చెబుతున్నాయి. 1931: భారత్‌లో చివరిసారిగా కుల గణన చేపట్టారు. ాఃఅలతో సహా అన్ని కులాల లెక్కలు తేల్చారు. అప్పటి నుండి, జనాభా లెక్కల్లో ాఅ (షెడ్యూల్డ్ కులాలు), ాు (షెడ్యూల్డ్ తెగలు) కు సంబంధించిన డేటా మాత్రమే అందుబాటులో ఉంది. సామాజిక న్యాయం, రిజర్వేషన్లకు, సంక్షేమ పథకాలకు కులాల జనాభా లెక్కలు చాలా ముఖ్యం.

**దశాబ్దాలుగా కాంగ్రెస్ ఏం చేసింది..**

1. 1947–1989: కాంగ్రెస్ ఆధిపత్యం కారణంగా కులాల వారీగా జనాభా లెక్కలు తేల్చలేదు. స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి 1989 వరకు దాదాపు కాంగ్రెస్ ఏకపక్షంగా పాలించింది. దాంతో ప్రధాన ప్రతిపక్షం లేని కారణంగా కుల గణన డిమాండ్ అంతగా రాలేదు. దాంతో కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ చొరవ తీసుకోలేదు.పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాజీవ్ గాంధీ ప్రభుత్వాలు కుల గణనను విస్మరించాయి. దీన్ని






కాంగ్రెస్ ప్రభుత్వాలు విభజన శక్తిగా భావించాయి. కులం కారణంగా సామాజిక విచ్ఛిన్నతకు దారితీస్తుందని భావించారు. 1990 దశకం: మండల్ కమిషన్ సిఫార్సులు, మరోవైపు కాంగ్రెస్ సైలెంట్

వి.పి. సింగ్ ప్రభుత్వం 1990లో మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసింది. దాంతో ాఃఅలకు రిజర్వేషన్లు లభించాయి. కాంగ్రెస్ దానిని వ్యతిరేకించలేదు. తెలివిగా కుల గణన డిమాండ్ చేయకుండా మౌనం వహించింది. ఈ అంశాన్ని తన ప్రధాన ఎజెండాలో చేర్చలేదు. 2011: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాజిక, ఆర్థిక సర్వే

యూపీఏ 2 హయాంలో మన్మోహన్ సింగ్ నేతృత్వం 2011లో సామాజిక- ఆర్థిక, కుల గణన నిర్వహించింది. దాదాపు 80 ఏళ్ల తర్వాత మళ్ళీ కులాల వారీగా జనాభా లెక్కల సేకరణకు ఇది బీజం వేసింది. ఆ సర్వేలో లెక్కలు సేకరించారు. కానీ అది అస్తవ్యస్తంగా, అసంపూర్ణంగా, వివాదాస్పదంగా మారింది. దేశంలో 46 లక్షలకు పైగా కులాలు ఉన్నాయని.. ఒకే కులం ఒక్కో రాష్ట్రలో ఒక్కో తీరుగా ఉందని సర్వేలో పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం ఈ లెక్కలు వెల్లడించలేదు. 2015లో ఎన్డీయే ప్రభుత్వ హయాంలో, కుల ఆధారిత డేటా బదులుగా.. సామాజిక-ఆర్థిక డేటా మాత్రమే ప్రచురించారు.

**2014- 2020: ఏ డిమాండ్ లేదు..**

కాంగ్రెస్ 2014లో అధికారం కోల్పోయింది. ప్రతిపక్షంలో ఉన్నా కూడా, కుల గణనకు సంబంధించి ఏ డిమాండ్ చేయలేదు. దానిపై స్పష్టమైన విధానం సైతం లేదు.

**2021 నుంచి నేటికి....**

2021 నుంచి కాంగ్రెస్ వైఖరి మారింది. ప్రాంతీయ పార్టీలు ఎస్పీ, డీఎంకే, ఆర్జేడీ, జేడీయూ,కుల గణనను డిమాండ్ చేయడంతో క్రమంగా కాంగ్రెస్ సైతం కుల గణనకు డిమాండ్ చేసింది. గత ఏడాది ఎన్నికల సమయంలో కాంగ్రెస్ దీన్ని తమ ఆయుధంగా వాడుకోవాలని చూసింది. తాము అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం కోసం "కుల ఆధారిత జనాభా గణన" అవసరమని రాహుల్ గాంధీ అన్నారు. జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు అని చెప్పారు.

**రాజకీయ, ఓటు బ్యాంకు కారణాలతో మౌనమా..**

కుల జనాభా లెక్కల డేటా సమాజంలో వర్గ విభజన చేసి బ్రహ్మణ, వైశ్యులు సహా అగ్ర కులాల ఓటు బ్యాంకు దూరమవుతుందని భావించారు. కుల గణన డేటా సామాజిక విభజనతో కాంగ్రెస్ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుందని భావించడం. ాఃఅల రాజకీయాల్లో కాంగ్రెస్ స్పష్టమైన విధానాన్ని పాటించలేదు. ఈ విషయంపై వారికి ఎలాంటి విధానం లేకపోయింది. వనరుల కొరత, డేటా నాణ్యత లాంటివి సాకుగా చూపుతూ కుల గణన జోలికి వెళ్లలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల మాట్లాడుతూ, "90 శాతం మంది ప్రజలు వ్యవస్థకు బయట ఉన్నారు. వారికి టాలెంట్ ఉన్నా అవకాశాలు రావడం లేదు. అందుకే, కుల గణన చేపట్టి అందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ సూచనల తరువాత దేశంలో కుల గణనపై ఆసక్తి నెలకొంది. ఆర్జేడీ, జేడీయూ, డీఎంకే లాంటి పార్టీలు ఇదే ఆలోచన చేయగా.. కాంగ్రెస్ వారికి మద్దతు ఇచ్చింది.

**యూపీఏ హయాంలో కులాల లెక్కలు వెల్లడి కాలేదు**

యూపీఏ 2 హయాంలో 2011–2012లో సామాజిక-ఆర్థిక, కుల గణన (ాఇఅఅ) నిర్వహించింది. దేశ వ్యాప్తంగా లెక్కలు తీసినా ప్రభుత్వం కులాల వారీగా జనాభా వివరాలను బహిర్గతం చేయలేదు. 2012లో సర్వే చేయగా, 2013లో డేటా రెడీ చేశారు. ఎన్నికల్లో నెగ్గాక డేటా విడుదల చేయాలనుకోగా.. 2014లో అధికారం కోల్పోవడంతో కులాల లెక్కలు బహిర్గతం కాలేదు.

# ప్రతీకారం తీర్చుకోవడానికి ప్లాన్ రెడీ

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. పాకిస్తాన్ పై భారతదేశం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఉగ్రవాదం పోరులో అమెరికా, రష్యా సహా అనేక ప్రపంచ దేశాలు భారతదేశానికి అండగా నిలుస్తున్నాయి. ఇదిలా ఉండగా, దేశ రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ ప్రధాని నరేంద్ర మోదీని ప్రధానమంత్రి నివాసంలో కలిశారు. నేవీ, వైమానిక దళ అధిపతుల తర్వాత, రక్షణ కార్యదర్శితో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏప్రిల్ 22న, అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన బైసారన్ వద్ద ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, ఉగ్రవాదులు 26 మంది అమాయకులను దారుణంగా హతమార్చారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ మంది పర్యాటకులే. 2019 పుల్వామా దాడి తర్వాత జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా భారత్ భావించింది. ఈ దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 26న, ప్రధానమంత్రి మోదీ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు కొనసాగింది. ఇందులో ప్రధాని మోదీ పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి అన్ని దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. 'సైన్యం తన సౌలభ్యం ప్రకారం సమయం, లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలి' అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది. పాకిస్తాన్ సైన్యం ఎల్ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది. దీనికి భారత సైన్యం తగిన సమాధానం ఇస్తోంది. మరోవైపు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న పాకిస్థాన్, చౌకబారు మిస్సైల్స్‌ను ప్రయోగిస్తూ, భారత్ దేశాన్ని రెచ్చగొడుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే గత ఆదివారం(మే 4) ప్రధానమంత్రి నివాసంలో భారత వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ప్రధాని మోదీని కలిశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత జరిగిన ఈ సమావేశం జాతీయ భద్రతకు సంబంధించిన



విషయాలకు చాలా ముఖ్యమైనది. ఈ సమావేశంలో ఐఏఎఫ్ చీఫ్ వైమానిక దళం సన్నాహాల గురించి ప్రధాని మోదీకి తెలియజేసినట్లు సమాచారం. శుక్రవారం (మే 2) నాడు, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి కూడా లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసంలో ప్రధానమంత్రిని కలిశారు. దాదాపు గంటసేపు ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో, నేవీ చీఫ్ నేవీ ప్రస్తుత సన్నాహాల గురించి వివరించారు. ఇటీవల, భారత నావికాదళ యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో అనేక నౌకా విధ్వంసక క్షిపణులను ప్రయోగించాయి. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే జరిగిన అఈూ సమావేశంలో పాకిస్తాన్‌కు భారతదేశం పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాకిస్తాన్ తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. భారతదేశం పాకిస్తాన్ వీసాను కూడా రద్దు చేసింది. భారత్‌లో ఉన్న పాకిస్తానీ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఇస్లామాబాద్‌లోని హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించి,భారతదేశంలోని తన హైకమిషన్‌లో సిబ్బందిని తగ్గించాలని పాకిస్తాన్‌ను కోరింది. దీంతో పాటు, పాకిస్తాన్ విమానాలకు భారతదేశం గగనతలాన్ని, పాకిస్తాన్ జెండా ఎగురుతున్న నౌకలకు పోర్టు ప్రవేశాన్ని మూసివేసింది. పాకిస్తాన్ నుండి అన్ని రకాల దిగుమతులను భారతదేశం నిషేధించినప్పుడు పాకిస్తాన్ అతిపెద్ద దెబ్బను ఎదుర్కొంది.

## అప్పు ఇవ్వొద్దు



ఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ చేస్తోంది భారత్. ఇప్పటికే ఐఎంఎఫ్ తలుపు తట్టిన ప్రధాని మోదీ సర్కార్ తాజాగా, ఇటలీలో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ను సంప్రదించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఏడీబీ వార్షిక సమావేశం కోసం ఇటలీకి వెళ్లిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పాకిస్తాన్‌కు ఇస్తున్న ఏడీబీ రుణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళుతోందని వివరించారు. ఏడీబీ చీఫ్‌తో పాటు, ఇటలీ ఆర్థిక మంత్రి జియాన్‌కార్లో గియోర్గెట్టితో కూడా ప్రత్యేక సమావేశమయ్యారు. పాకిస్తాన్‌కు ఇచ్చే నిధుల విషయంలో పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మే 4 నుండి 7 వరకు జరగనున్న ఆసియా అభివృద్ధి బ్యాంకు (%ాణదీ%) గవర్నర్ల బోర్డు 58వ వార్షిక సమావేశంలో సీతారామన్ ఇటాలి మిలాన్‌లో పర్యటిస్తున్నారు. గవర్నర్ల బోర్డు వార్షిక సమావేశానికి నిర్మలా సీతారామన్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు

## భారత్‌కు అండగా ఉంటాం

**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసి మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్–పాకిస్తాన్ ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ.. భారత్ కు అండగా ఉంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం మోదీకి ప్రత్యేకంగా ఫోన్ చేసిన పుతిన్.. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ కు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు పుతిన్,. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రన్ ధీర్ జైశ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరుకు రష్యా అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందుకు తీసుకురావాలని పుతిన్ నొక్కి చెప్పినట్లు స్పష్టం చేశారు ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరి బిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది.

## 1500 కోట్ల మనీల్యాండరింగ్ కేసులో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ చౌకర్ అరెస్ట్

**చండీఘడ్ :** కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ చౌకర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇవాళ అరెస్టు చేశారు. సుమారు 1500 కోట్ల మనీల్యాండరింగ్ కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని ఓ హోటల్ నుంచి అతన్ని కస్టడీలోకి తీసుకున్నారు. హర్యానాలోని సమల్కా ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ రాజకీయాల్లో పేరుగాంచిన వ్యక్తి. ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎన్నికయ్యారు. ఇదే స్కామ్‌తో లింకున్న వ్యక్తులను ఈడీ అరెస్టు చేసింది. ధరమ్ సింగ్ కుమారుడు సికందర్ చౌకర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. షెల్ కంపెనీలకు మనీల్యాండరింగ్ చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్‌తో పాటు ఇతర రంగాల్లో చోటుచేసుకున్న ఆర్థిక అక్రమాల నేపథ్యంలో దర్యాప్తు చేపట్టారు. 2023లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది.మాజీ ఎమ్మెల్యే ధరమ్ చోకర్ అతని కుమారులు ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. 1500 ఇండ్లు కట్టిస్తామని చెప్పి సుమారు 363 కోట్లు వసూల్ చేశారు. గురుగ్రామ్‌లో సెక్టార్ 68లో ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. 2021–22 నాటికి ఇండ్లను కట్టిస్తామని హామి ఇచ్చారు. కానీ ఆ కమిట్‌మెంట్‌కు కట్టుబడి లేరు. మహిర గ్రూపునకు వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు జరిగాయి. కంపెనీ డైరెక్టర్లు డబ్బును అక్రమంగా తరలించినట్లు ఈడీ ఆరోపించింది. నిర్మాణ ఖర్చులకు చెందిన నకిలీ పత్రాలు చూపించారు.ఫేక్ బిల్లులు, ఇన్‌వాయిస్‌లు చూపించి.. మహిరా డైరెక్టర్లు ఆ డబ్బును వ్యక్తిగత అవసరాలకు వాడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మహిర గ్రూపునకు చెందిన వాహనాలు, నగదు, బంగారం, నగలను 2023 జూలైలో సీజ్ చేశారు. 2009లో తొలిసారి హర్యానా జనహిత్ కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి గెలిచారు. ఇక ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారాయన. 2014లో ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. మళ్లీ 2019లో సమల్కా నుంచి ఆయన గెలిచారు.

## ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్థాన్‌కే నష్టం



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తలు ఇలాగే కొనసాగితే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుందని తెలిపింది. ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు లాంటివి తలెత్తుతాయని మూడీస్ పేర్కొంది. పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరించింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్ ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. అదేవిధంగా భారత ఆర్థికవ్యవస్థ బలంగానే ఉంటుందని, స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని మూడీస్ తెలిపింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటాయంది. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతి స్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంటాయని అనుకోబోమని, ఎందుకంటే భారత్‌కు పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువని, భారత్ మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5 శాతం మాత్రమేనని మూడీస్ వెల్లడించింది. 'ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకారం భారత్–పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండవచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడవచ్చు. ఇరుదేశాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకానీ విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు' అని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది.

## ఎవరీ బీజేపీ లీడర్? భద్రతా దళాలతో మంచులో రన్నింగ్



**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న వేళ.. ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బీజేపీకి చెందిన సీనియర్ నాయకుడు భద్రతా సిబ్బందితో మంచులో పరుగెడుతూ దాని వెనుక బ్యాక్ గ్రౌండ్‌లో ఓ బాలీవుడ్ సాంగ్ ? ప్లే అవుతున్న వీడియో ఇప్పుడు విశేషంగా వార్తల్లో నిలిచింది.

**ఎవరీ బీజేపీ లీడర్?**

రవీందర్ రైనా.. బీజేపీలో సీనియర్ నాయకుడు. జమ్మూ కశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్, మాజీ ఎమ్మెల్యే ఈయన. అయితే ఎప్పుడు వార్తల్లో పెద్దగా కనిపించని రవీందర్ రైనా.. ఒక్కసారిగా హాట్ టాపిక్ గా నిలిచారు. ఒ?క బృదం భద్రతా బలగాల్ని వెంట బెట్టుకుని ఆయన కూడా మంచులో పరుగెడుతూ కనిపించారు. దీనికి సంబంధించిన షార్ట్ వీడియోను ఆదివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఇప్పుడు అది వైరల్ గా మారింది.

**మండిపడ్డ కాంగ్రెస్**

దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల్ని ఈ తరహాలో ఉపయోగించుకుంటారా అంటూ మండిపడింది. ఈ వీడియోపై సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా ష్రినాతే ధ్వజమెత్తారు. పహల్గామ్ దాడి తర్వాత దేశం అంతా తీవ్ర శోకంలో ఉంటే ఇలా చేయడం సమంజసం కాదంటూ విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో కొంతమంది తన కుమారుల్ని కోల్పోగా, మరికొంతమంది తల్లిదండ్రుల్ని, పలువురు భర్తల్ని కోల్పోయారు. మరి ఈయన అయితే మంచి రిథమ్ లో ఉన్నారు. రీల్స్ షూటింగ్ చేసుకుంటున్నారు. భద్రతా సిబ్బందిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు పడాల్సిన చర్య' అంటూ మండి పడ్డారు.

# రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమ్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టవిటీ మరింత పెరగనుందని, భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.

నితిన్ గడ్కరీ మాట్లాడు తూ. పండిట్ దీన్ దయాళ్ గారి సామాజిక చింతన మాకు ఆదర్శం.. మీ జిల్లాకు రావడం చాలా ఆనందంగా ఉంది నాకు మీ సమస్యలు వినే అవకాశం కలిగింది.. గడ్చిరోలి జిల్లాలో ఒకప్పటి పరిస్థితి వేరు కానీ ఇపుడు పరిస్థి తులు మారుతున్నాయి.. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అవసరం మేము దానికోసం పని చేస్తాం.. ప్రతి యువకుడు ఉపాధి పొందాలి.. డబ్బులు డిపాజిట్ చేసినట్టు నీరు కూడా డిపాజిట్ చేయవచ్చు..

వాటర్ స్టోరేజ్ సామర్థ్యం పెంచడానికి డ్యాంలలో పూడిక తీశాం.. నేషనల్ హైవే అథారిటీ తరఫున రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించ కుండా బావుల్లో, చెరువుల్లో పూడిక తీయడానికి మేము సిద్ధంగా ఉన్నాం..

దీని వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. నీటి కోసం రైతుల ఆత్మహత్యలు ఆగుతాయి.. నేను ముంబాయిలో మంత్రిగా



ఉన్న కాలంలో వాజ్ పెయి గారి ఆదేశంతో గ్రామాలకు కనెక్టివిటీ చేసే కార్యక్రమం నా వయస్సు 33 ఏళ్ళు ఉన్నప్పుడు చేపట్టాను.. ఇదే ఇప్పటి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన.. తెలంగాణలో రహదారులు బాగు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నాం..

నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో 2,511 కిలో మీటర్ ఉండగా ఇపుడు దాదాపు 5000 కిలోమీటర్లు పెంచాం.. తెలంగాణలో ఇంకా 2లక్షల కోట్ల రూపాయల పనులు చేపడతాం.. ఇది ట్రైలర్ మాత్రమే పిక్చర్ ఇంకా మిగిలి ఉంది. తెలంగాణ ఆదివాసీ జిల్లాలైన ములుగు , అదిలాబాద్ జిల్లాలకు కూడా వెళ్లేందుకు జాతీయ రహదారుల కనెక్టివిటీ కలుపుతాం.. రాష్ట్ర అభివృ ద్ధికి నీరు, ట్రాన్స్పోర్ట్, విద్యు త్, చాలా అవసరం అవి ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి.. 17 వేల కోట్ల ఖర్చుతో లక్ష కోట్లతో గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేస్తున్నాం.. 4500 కోట్లతో తెలంగాణలో గ్రీన్ వే పనులు ప్రారంభమ య్యాయి.. ఆసియాలో అన్నిటికంటే పెద్ద టన్నెల్ నిర్మాణం చేపడుతున్నాం.. దానికి సంబంధించి పనులు కొంత మేర పూర్తయ్యాయి.. సూరత్ నుంచి నాసిక్, అహ్మద్ నగర్, షోల పూర్ కర్నూలు, హైదరాబాద్ కన్యాకుమారి, కొచ్చి, త్రివేండ్రం బెంగళూర్ లను కలిపేలా గ్రీన్ వే నిర్మాణం చేపడుతున్నాం.. భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత, అలాంటి సంస్కృతులను ఈ గ్రీన్ జాతీయ రహదారులు కలుపుతాయి.. 491 కోట్ల రూపాయలతో అదిలాబాద్ నుంచి బేల పనులు మంజూరు చేశాం.. ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల 5వేల కోట్లతో, 132 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారి మంజూరు చేస్తున్నాం.. జగిత్యాల నుంచి కరీంనగర్ జాతీయ రహదారి రాబో యే 3నెలల్లో ప్రారంభం అవుతుంది.. నాగ్ పూర్ నుంచి హైదరబాద్ వరకు 471 కిలోమీటర్ల ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నా మని కేంద్రమంత్రి అన్నారు.

### గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం...

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభి వృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుం దని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు... కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు.

### రోడ్డు ప్రమాదాలు తగ్గాయి..కిషన్ రెడ్డి

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎవరిమీద మీ సమరం?

-మొదటిపేజీ తరువాయి

రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారని ఈ సందర్భంగా వారికి ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోని వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయి లేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

కేవలం పదహారు నెలల్లో తమ ప్రభుత్వం రైతుల ఖాతాలకు రూ. 30 వేల కోట్ల నగదును బదిలీ చేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి సైతం బకాయిలు పెట్టి వెళ్లిన ఘనత గత ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులు నిర్మించామని చెప్పి.. కాంట్రాక్టర్లకు సైతం బకాయిలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదని.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వమ న్నారు. మనం పాలకులం కాదని సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు.. సమరమని అంటున్నారని మండిపడ్డారు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అంటూ కార్మిక జేఏసీ నేతలను ఆయన నిలదీశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని.. ఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందామన్నారు. మనం సమరం చేయడానికి ఇక్కడ లేమని.. ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడ ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన



మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదు.స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దంటూ కార్మికల నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు.. బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. స్వీయ నియంత్రణనే దీనికున్న ఏకైక పరిష్కారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దంటూ కార్మిక సంఘాల నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేనని స్పష్టం చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పాడుకున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమన మని పేర్కొన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దని సూచించారు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశు ద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు.

# పెద్దపల్లిలో నేతల మధ్య కోల్డ్ వార్

**కరీంనగర్ :** ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలే. అంతేకాదు?వారిద్దరు సొంతపార్టీ నేతలే. కానీ ఎన్నడూ కలవరు..మాట్లాడుకోరు. సొంతపార్టీలో ఉంటూ ఇద్దరూ కలిసి అధికార పార్టీపై పోరాడాల్సింది పోయి? ఆధిపత్యపోరు కోసం కయ్యానికి కాలుదువ్వుతు న్నారట. జిల్లా అధ్యక్షుడికి సహకరించకుండా? మాజీ ఎమ్మెల్యే దూరంగా ఉండడం ఇప్పుడు పెద్ద చర్చకే దారి తీస్తుంది. అయితే ఆ మాజీ ఎమ్మెల్యే వ్యహరిస్తున్న తీరు ఇప్పుడు ఆ జిల్లా రాజకీయాల్లోనే కాదు..పార్టీలోను చర్చనీ యాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జిల్లా అధ్యక్షుడు చందర్ ఇద్దరూ సఖ్యతగా ఉన్నప్పటికి..మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాత్రం వీళ్లతో కలిసి రావడం లేదట. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు సైతం అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. తన నియోజకవర్గం లో మరొకరి పెత్తనాన్ని మనోహర్ రెడ్డి అస్సలు సహించడం లేదని టాక్. దీంతో జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను సైతం ఎవరి పరిధిలో వారు నిర్వహించుకుం టున్నారు. ఏదైనా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తే జిల్లా కేంద్రం పెద్దపల్లిలో కాకుండా రామగుండం, మంథనిలో నిర్వహిస్తున్నారట గలాబీ నేతలు. మనోహర్ రెడ్డి ఆదేశిస్తే తప్ప ఆయన అనుచరులు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడంలేదట. ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం నుండి చందర్ తన శ్రేణులను తీసుకొస్తే..మనోహర్ రెడ్డి అనుచరులు రచ్చకు దిగుతున్నారట. దీంతో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమాశాలు కాస్తా రసాభాసగా మారుతున్నాయట. ఇటీవల ఎమ్మెల్సీ కవిత జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇరువర్గాలు బాహాబాహికి దిగడంతో వర్గపోరు బహిర్గతంది. జిల్లా అధ్యక్షుడి హోదాలో కోరుకంటి చందర్ గోదావరి తల్లి కన్నీటి గోస పేరిట రామగుండం నుంచి కొండపోచమ్మసాగర్ వరకు పాదయాత్ర చేసి కేసీఆర్ ను కలిశారు. పాదయాత్రలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నప్పటికి..మనోహర్ రెడ్డి మాత్రం ఎక్కడా కన్పించక పోవడం చర్చనీయాంశమైంది. కనీసం పెద్దపల్లి మీదుగా సాగుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలపలేదట.జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చందర్ కు మనోహర్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరించడం లేదనేది ఆ పార్టీలో అంతా ఓపెన్ గానే చెప్పుకుంటున్నారు. అందుకే జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కోరుకంటి చందర్..అధికార పార్టీపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నా..పార్టీ బలోపేతం కోసం ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలన్నా కాస్తా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందట. ఇలా జిల్లా అధ్యక్షుడిని ముందుకు నడవ నీయకుండా రకరకాల డిమాండ్లతో మనోహర్ రెడ్డి అడ్డు పడుతుండడంతో ఏం చేయాలో అర్థంకాక కోరుకంటి తల పట్టుకుంటున్నారట. అందుకే తన నియోజకవర్గం వరకే కోరుకంటి పరిమితం అవుతున్నారంటూ నేతలు చెప్తున్నారు.ఓ పక్క నేతలంతా ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పార్టీ అధిష్టానం చెప్తుంటే. పెద్దపల్లిలో మాత్రం నేతల మధ్య సఖ్యత లోపించి పార్టీ కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. అధికార పార్టీని ఢీకొని మరోసారి అధికారంలోకి రావాలంటే..కలిసి కట్టుగా నడవాల్సిన నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే ఎలా అంటూ పార్టీ నేతలు చర్చించుకుం టున్నారు. ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో కూడా మాజీల హోదాలోనే రాజకీయాలు సాగించాల్సి ఉంటుందంటూ సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు నేతల మధ్య జరుగుతున్న ఇంటర్నల్ వార్ ను పార్టీ అధిష్టానం ఏ విధంగా చక్కదిద్దుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ఇద్దరూ కలిసి ముందుకు నడిచి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఇద్దరిపై ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ సత్తా ఏంటో చూపించాలని పార్టీ నేతలు కూడా కోరుతున్నారు. మరి రాబోయే రోజుల్లోనైనా ఇద్దరూ కలిసి ముందుకు నడుస్తారా లేక ఇలాగే అధిపత్యం కోసం పోట్లాడుకుంటారా అనేది చూడాలి.

## తెలంగాణలో పలు చోట్ల భూకంపం

-మొదటిపేజీ తరువాయి

ప్రకంపనలు ప్రజల్ని ఆందోళనకు గురి చేశాయి. భూమి కంపించడంతో ప్రజలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. మరోవైపు, మేడిపల్లి మండలంలో భూ ప్రకంపనలతో పల్లె అర్జున్ అనే రైతు ఇల్లు కూలింది. ఇల్లు కూలే సమయంలో ఇంట్లో ఉన్న అర్జున్ కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

## తెలంగాణలో ఐదురోజులు వానలు



-మొదటిపేజీ తరువాయి

కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని.. భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో పిడుగుల వాన కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట ఉరుములు, పిడుగులు, ఈదుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, గురు, శుక్రవారాల్లోనూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వానలు కురుస్తాయని వివరించింది.

## హరిరామ్ ఏసీబీ కస్టడీ..
## నేడు, రేపు అత్యంత కీలకం



**హైదరాబాద్ :** ఆదాయానికి మించి ఆస్తుల కేసులో కాళేశ్వరం ప్రాజెక్ట్ మాజీ ఈఎన్‌సీ హరిరామ్ కస్టడీ కొనసాగుతోంది. ఐదురోజుల కస్టడీలో భాగంగా ఏసీబీ అధికారులు నాలుగో రోజు ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు వాటి కొనుగోళ్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. సోదాల్లో భాగంగా గుర్తించిన బ్యాంకు లాకర్లు తెరిపించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈరోజు బ్యాంకు లాకర్లు తెరిచే అవకాశం ఉంది. వాటిని తెరిస్తే మరికొన్ని కీలక పత్రాలు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలోనూ ఏవైనా ఆస్తుల పత్రాలు లభిస్తే వాటి ఆధారంగా కూడా హరిరామ్‌ను మరింత లోతుగా ప్రశ్నించే అవకాశం ఉంది. హరిరామ్‌ను ఐదురోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఈరోజు నాలుగోరోజు విచారణ కొనసాగుతోంది. అయితే గడిచిన మూడు రోజుల విచారణలో కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బంజారాహిల్స్ ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్‌ను దాదాపు ఐదు మంది అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు వందల కోట్లు ఆస్తులు కూడబెట్టినట్లు ఇప్పటికే అధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఇంకా బినామీ ఆస్తులకు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈరోజు సాయంత్రం లోగా బ్యాంకు లాకర్లను కూడా తెరిచే అవకాశం ఉంది. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బంగారం, ఇతరత్రా కీలకమైన డాక్యుమెంట్లు దొరికితే వాటికి సంబంధించి కూడా పూర్తి స్థాయిలో విచారణ కొనసాగించే అవకాశం ఉంది. కొండాపూర్, మాధాపూర్, శివారు ప్రాంతాల్లో హరిరామ్‌కు సంబంధించిన విల్లాలు ఉన్నట్లు గుర్తించి.. వాటి పత్రాలను సీజ్ చేశారు. మూడు రోజుల విచారణలో ఏసీబీ అధికారులకు హరిరామ్ సహకరించడం లేదని సమాచారం. దీంతో నేడు, రేపటి విచారణ చాలా కీలకమని చెప్పుకోవచ్చు. ఈ రెండు రోజుల విచారణ తర్వాత ఎలాంటి అంశాలు వెలుగులోకి వస్తాయి.. రిమాండ్‌కు తరలించే సమయంలో ఎలాంటి కీలక అంశాలు రాబట్టారు అనే విషయాలను రిమాండ్ రిపోర్టులో పేర్కొనే అవకాశం ఉంది. ఈరోజు మధ్యాహ్నం తరువాత హరిరామ్‌ను తీసుకెళ్లి బ్యాంకు లాకర్లు ఓపెన్ చేసి అక్కడే విచారణ జరిపే ఛాన్స్ ఉంది.

## ‘ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?’

-మొదటిపేజీ తరువాయి


అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటి?, మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపోవాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండి’ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు బండి సంజయ్. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

## సంపాదకీయం

# కులగణన ఆవశ్యకత, సవాళ్లు

భారత దేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటి వరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక, –ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా, న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి, వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలకపాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి, వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి, ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. భారత దేశం విశాల జనాభా, భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు, ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన, ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి, నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు, సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం, స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి, యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమా చారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, దశలవారీగా గణన నిర్వహించడం, వనరులను తెలివిగా కేటాయించడం అవసరం. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశం, దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పుడు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా గోప్యత, భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ, నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటో కాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. స్పష్టమైన లక్ష్యాలు, పరిధిని నిర్దేశించడం, సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం, ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం, నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు. సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# సరస్వతీ ప్రియ పుత్రుడు




పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత. తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసారు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళ భాషను ఉపయోగించిన సినీ ఆదికవి. “సాహసం శాయరా డింభకా”, “చూపులు కలిసిన శుభవేళ”, “లాహిరి లాహిరి లాహిరిలో”, “అహ నా పెళ్ళంట” వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన ‘శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే’ పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం. పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించారు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నారు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరారు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయారు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారు. అప్పుడే ‘జన్మభూమి’ అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో ‘శారద’ అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించారు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన ‘మేవార్ పతన్’, ‘పాషాణి’ నాటకాలను తెలుగులోకి అనువదించారు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో ‘జేబున్నీసా’, ‘వింధ్యరాణి’, ‘నారాజు’, ‘క్షాత్రహిందూ’, ‘ఒకే కుటుంబం’ వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించారు. వాటిలో ‘ఒకే కుటుంబం’ నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించారు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా ‘మాయాబజార్’. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... “మాయ” తెలుగు పదానికి ‘బజార్’ అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా ‘బజార్’ అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టారు. ‘ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి’ అంటుండే వారు. ‘రసపట్టులో తర్కం కూడదు’, ‘భలే మామా భలే’, ‘ఇదే మన తక్షణ కర్తవ్యము’ వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం.. 1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన ‘పెళ్లినాటి ప్రమాణాలు’ చిత్రానికి, 1960 లో సారణీ వారి ‘మహాకవి కాళిదాసు’ సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి ‘అప్పుచేసి పప్పుకూడు’ సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. ‘మహాకవి కాళిదాసు’ చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని ‘జగదల్ ప్రతాపన్’ చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో ‘జగదేకవీరుని కథ’ అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన ‘మహామంత్రి తిమ్మరుసు’ చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద ‘శ్రీకృష్ణార్జున యుద్ధం’ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చారు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా ‘అజిభీదఫపా స్వాములు’ అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టారు పింగళి. ‘సి.ఐ.డి’ (1965), రాజకోట రహస్యం’ (1971) చిత్రానికి, ‘శ్రీకృష్ణసత్య’ (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన ‘చాణక్య చంద్రగుప్త’ సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశారు.

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి.ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి.భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం దృవపరుస్తున్నది. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు – ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమయిన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో మూతులు, ముక్కులు నాకించుకోవడం, అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలు కోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే...మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం అవసరం, అనివార్యం.

# అస్తమాను తగు జాగ్రత్తలతో జయించవచ్చు !

దీర్ఘకాలిక అసాంక్రమిక లేదా అంటువ్యాధి కాని (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్) వ్యాధుల్లో అస్తమా లేదా ఉబ్బసం అతి ప్రధానమైనది. ప్రపంచ్యాప్తంగా సాలీనా 260 మిలియన్ల ప్రజలు ఈ వ్యాధితో బాధపడడం, అందులో 4.5 లక్షల వరకు మరణాలు కూడా సంభవిస్తున్నాయని అంచనా. పిల్లలు, యువతలో కూడా 15 శాతం వరకు నమోదు అవుతున్న అస్తమా వ్యాధి తగు జాగ్రత్తలతో ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అస్తమా దాడి లేదా అస్తమా అటాక్ జరగడం వల్ల రోగుల్లో నిరాశ, కుటుంబ సభ్యుల్లో ఆందోళనలు పెరగడం, ఆసుపత్రి పాలు కావడం, చివరకు ప్రాణాలు కూడా పోవడం జరగవచ్చు. అల్ప–మధ్య ఆదాయ దేశాల్లో వైద్య సదుపాయాలు కొరవడడం, కార్టికోస్టిరాయిడ్ ఇన్‌హేలర్ ఔషధాల ధరలు అధికంగా ఉండడంతో అస్తమా కారణ మరణాలు 96 శాతం వరకు నమోదు కావడం విచారకరం. భారత్‌లో అత్యధిక ఉబ్బస రోగులు ఉన్నట్లు, మరణాలు కూడా 3.4 కోట్ల వరకు నమోదు అవుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 1998లో “గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ అస్తమా” చొరవతో మే మాసపు తొలి మంగళ వారం (అనగా 06 మే 2025) రోజున ప్రారంభమైన “ప్రపంచ అస్తమా దినం” ద్వారా ఉబ్బస వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, అస్తమా రోగులకు ఆత్మవిశ్వాసం పెంచడం, కుటుంబాలకు ధైర్యాన్ని అందించడం, ఆధునిక పరిశోధనలతో ఉత్తమ చికిత్స విధానాలను రూపొందించడం లాంటి అంశాల ఎజెండాగా ప్రపంచ ఉబ్బస దినం వేదికలను వాడుకుంటున్నారు. 2025 ప్రపంచ అస్తమా దినం ఇతివృత్తంగా “మేక్ ఇన్‌హేలర్ ట్రీట్‌మెంట్స్ అక్సెసెబుల్ ఫర్ ఆల్” అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత అవగాహన కలిపించడం కొనసాగుతున్నది. సరైన ఔషధాలను వాడుతూ ఉబ్బసాన్ని, ఉబ్బస దాడిని అదుపు చేసుకోవచ్చనే ధైర్యాన్ని కల్పించడం ప్రధాన ఉద్దేశంగా తోస్తున్నది. అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించవచ్చు. కలుషిత గాలి, శీతల గాలులు, పూల సుగంధ పరిమళాలు, దుమ్ము ధూళి, సిగరెట్టు పొగలు, బాణాసంచా కాల్చడం, అగరు వత్తుల పొగలు, ఫేస్ పౌడర్ పీల్చడం, ఎలర్జీకి కారణమయ్యే వాటికి దూరంగా ఉండడం వల్ల ఉబ్బసం వ్యాధి నివారించబడుతుంది లేదా వ్యాధిగ్రస్థుల్లో ఉపశమనం కల్పించబడుతుంది. వీటితో పాటు రోగులకు దూరంగా ఉండడం, శీతల వాతావరణాలకు



దూరంగా ఉండడం, ఇల్లు/ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, అందుబాటులో ఉన్న అన్ని వ్యాధుల కట్టడికి టీకాలను తీసుకోవడం, వైద్యుల సూచనలతో తగు ఔషధాలను విధిగా వాడడం తప్పనిసరిగా చేయడానికి ప్రయత్నించాలి. ప్రపంచవ్యాప్తంగా అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించడంతో పాటు రోగులకు సరైన సూచనలు చేయడం, అన్ని ప్రాంతాల్లో ఉబ్బస వ్యాధి ఔషధాలను తక్కువ ధరలకే అందుబాటులో ఉంచడం, అస్తమా విద్యను విస్తరించడం, ఉబ్బస రోగులను/పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం నేటి కనీస అవసరంగా పేర్కొనబడుతున్నది. అస్తమా మరణాలను తగ్గించడం, అస్తమా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వాలు, పౌర సమాజం భావించాలి. పేదరికం, అవగాహనలేమి, అపరిశుభ్ర వాతావరణం, పోషకాహారం కొరవడడం, ఔషధాలు తీసుకోకపోవడం, వైద్య సదుపాయాల కొరత లాంటివి అస్తమాను ప్రాణాంతక వ్యాధిగా మార్చుతున్నాయి. మన ఊరు వాడల్లో అస్తమా రోగులు ఉన్నట్లయితే తగు జాగ్రత్త సూచించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యాన్ని వివరించడం మనందరి కనీస బాధ్యత.

# కార్మిక వర్గ ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్

**రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్,**




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ప్రపంచ కార్మిక వర్గపు ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్ అని రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ లు పేర్కొన్నారు. సోమవారం రామ గుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ల్ మార్క్స్ 208వ జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని దోపిడీ నుంచి విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ రూపొందించారని అన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని కార్ల్ మార్క్స్ ఉధృతం చేశారని పేర్కొన్నారు. సమాజంలో అందరికీ తిండి, ఇల్లు, బట్ట లాంటి కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారన్నారు. సమాజంలో రోజురోజుకు పేదల సంఖ్య పెరుగుతోందని, అదే స్థాయిలో కార్పొరేట్ల సంపద కూడా తీవ్రంగా పెరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ధనిక, పేదల మధ్య అంతరాలు తగ్గించేందుకు మార్క్సిజం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. శ్రామిక వర్గం కులం, మతం ప్రాతిపదికన కాకుండా శ్రమ ఆధారంగా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మార్క్స్ జీవితంలో అనేక త్యాగాలు మనకు స్ఫూర్తిదాయకమని, ఆ త్యాగాల స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మార్క్స్, ఎంగిల్స్ కార్మిక వర్గం కోసం తమ యావదాస్తిని త్యాగం చేయడంతో పాటు కుటుంబంలో అనేక రకాల ఇబ్బందుల్ని ఎదుర్కొని ముందుకు సాగారని అన్నారు. అలాంటి త్యాగ స్ఫూర్తితో దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాసరాజయ్య, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 20న సమ్మె

**సంస్థ చైర్మన్ కు నోటీస్ అందజేసిన కార్మిక సంఘాలు**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొన్ని కార్మిక సంఘాలు సమ్మె తలపెట్టాయి.ఈ మేరకు హెచ్ ఎం ఎస్,ఐఎఫ్ఎస్సి,టిఎస్ యుఎస్,ఏఐటియు,టిఎన్టియుసి,ఎస్ జి కే ఎస్ తదితర కార్మిక సంఘాల నాయకులు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ ల అమ్మకానికి పూనుకుందని,కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయమన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణిలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని,సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని,అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని,కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి.శ్రీనివాసులు వినతి పత్రం అందజేసిన వారిలోసమ్మె నోటీసు ఇచ్చిన వారిలో హెచ్ ఎం ఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహమ్మద్,జి ఎల్ బి కే ఎస్,ఐ ఎఫ్ టి యూ జనరల్ సెక్రెటరీజె.సీతారా మయ్య,తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కామెర గట్టయ్య, ఏ ఐ ఎఫ్ టి యూ అధ్యక్షులు జి.రాములు,టి ఎం టి యూ జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్, ఎస్ జి కే ఎస్ అధ్యక్షులు మహేందర్,టిఎన్టియుసి అధ్యక్షులు బోసు,కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు,కృష్ణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## త్వరలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా

**హాజరు కానున్న 100 కంపెనీల ప్రతినిధులు**
**యువతీయువత సద్వినియోగం చేసుకోవాలి**
**సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణిలో త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహించన్న ట్లు సింగరేణి అర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు.సోమవారం స్థానిక జీఎం కార్యాల యంలో జాబ్ మేళా పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి సిఅండ్ ఎమ్ డి సూచనలతో త్వరలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు భాగంగా తలపెట్టిన జాబ్ మేళాకు సంబందించిన పనుల పురోగతికి చేపట్టాల్సిన ప్రణాళికల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాబ్ మేళాకు హైదరాబాదు కు చెందిన 80 నుండి100 ప్రైవేటు కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కంపెనీలలో పని చేసేందుకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పిస్తామని,ఇందుకోసం త్వరలో ఇంటర్వ్యులు నిర్వహిస్తామని చెప్పారు. జాబ్ మేళా నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు,ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని,ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని జియం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆసక్తి గల నిరుద్యోగ యువతి,యువకులు పదవ తరగతి నుండి పిజి,సాంకేతిక విద్య,ఇతర పై చదువులు చదివిన వారు 2పాస్ పోర్ట్ సైజ్ పొటోలు,సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫిలతో అర్జీ1 జివిటిసి లో ధరఖాస్తు లను స్వయంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇతర వివరాలకు సెల్ నెం.9491144252 నెంబరు లో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ డిజియం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు ఆంజనేయులు,ఆంజనేయ ప్రసాద్,వర ప్రసాద్ లక్ష్మి రాజం,ధనలక్ష్మి బాయి,రాజేష్ కుమార్,అశోక్ రావు,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# భారీ ఈదురు గాలులకు చెట్లు విరిగి ఇల్లు ధ్వంసం





**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 5** మందమర్రి మార్కెట్ కే కే– 5 ఫిల్టర్బెడ్ ప్రాంతంలో శనివారం రోజున,రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు,వర్షానికి బానోతు కుమార్ – కమల యొక్క ఇల్లు మీద పెద్ద చెట్టు వేర్ల తో సహా విరిగి పడటంతో ఇల్లు,రేకులు,గోడలు పూర్తిగా ధ్వంసమవడం జరిగింది.స్థానికులు సమస్యను మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబా రపు కిరణ్కి తెలియజేయడంతో.. వెంటనే సంఘటన స్థలానికి పరిశీలించి వేను వెంటనే ఎం.ఆర్.ఓ కి తెలియచేయడంతో, స్పందించిన అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే నష్టపరిహారానికి సంబంధించి వివరాలు సేకరించడం జరిగింది. ఆర్థికంగా నష్టం పరిహారం ఇవ్వగలరని, అధికారులను యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ పెద్దిరాజు సురేందర్ సుజిత్ రవికిరణ్ చోటు గణేష్ మహేష్ అశ్రఫ్ కిరణ్ సతీష్ సోహైల్ చింటూ సమీర్ టీం కోరడం జరిగింది.ఆ కుటుంబానికి వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది.

## త్రాగు నీటి పైప్ లైన్ నుంచి నీటి లీకేజీ ని అరికట్టండి.

**కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ జనగామలోని మల్లేపల్లి రాజం కమాన్ వద్ద ఎస్సీ కాలని కి వచ్చే మంచి నీటి పైపు లైన్ గత కొద్ది రోజుల నుండి లీక్ అయి నీరు బయటకు వస్తుందని, దానిని గ్రామ నాయకులు, పెద్దలు బాగు చేయించాలని కోరుతూ, కాలనీ వాసులు సోషల్ మీడియాలో నీటి లీకేజీ వీడియో ను పోస్ట్ చేసిన సందర్భంగా సిపిఐ పక్షాన స్పందించి సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగిందని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. త్రాగునీరు ఇలా బయటకు రావడం వలన నీరు కలుషితం అవుతు%శీ%దని, . వచ్చేది వర్షాకాలం ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన పేర్కొన్నారు. కనుక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి త్రాగునీటి పైపులైన్ నుంచి నీటి లీకేజీ ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఏ టీ సీ సెంటర్ ను సందర్శించిన పెద్దపల్లి ఎం.పీ,జిల్లా కలెక్టర్



**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 5** పెద్దపెల్లి ఎం.పీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి, మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి)ని సందర్శించారు. సెంటర్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలు,కేంద్రంలోని ప్రత్యేకతలను ఎం.పీ సమీక్షించారు. టెక్నికల్ శిక్షణ, ఉపకరణాల అందుబాట్లపై అధికారులు ఇచ్చిన, వివరాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఎం.పీ హామీ ఇచ్చారు.గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఏటిసి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా..శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతాయని తెలిపారు.ఈ సందర్శనలో అధికారులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చాలలో ఘనంగా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభ మైనది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ విచ్చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ మరియు ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లాలో 29 పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించిందని దాన్లో భాగంగా మార్చాల ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరము ప్రారంభించబడినది. ఈ శిబిరంలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందిం చడానికి వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్ మాథ్స్ డాన్స్ కుట్లు అల్లికలు ఆర్ట్ అండ్ కల్చర్ వంటి కార్యక్రమాల్లో శిక్షణ ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి సి హెచ్ వెంకటరమణ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నారాయణ గౌడ్,పాండు, యాదయ్య గౌడ్,మన్సూర్, మరియు గ్రామ విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు మదన్మోహన్ రావు శిక్షకులు హేమ మాధురి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ రూమ్ లో చరవాణిలకు సెలవు

**తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో కొత్తరూల్ అమలకు శ్రీకారం**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బంది తరగతి గదుల్లో చరవానీలను వాడొద్దని తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది వచ్చే విద్యా సంవత్సరం నుంచి క్లాస్ రూమ్ లో సెల్ ఫోన్ వాడితే కట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారుల కు, రీజినల్ జైన్ డైరెక్టర్లకు, డైట్ ప్రిన్సిపాల్ లకు నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేసిందన్న సమాచారంతో విద్యా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ నిబంధనలను పక్కగా అమలు చేయాలని ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడు క్లాస్ రూమ్ లో సెల్ఫోన్లతో దొరికిన ఉపాధ్యాయులకు కఠిన చర్యలు ఉంటాయని విద్యాశాఖ స్పష్టం చేసిందట. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నడపాలని ఆలోచనతో ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యంగా అడ్మిషన్లు తగ్గిపోవడానికి కారణం ప్రభుత్వ ఉపాధ్యాయులు తాము ఉద్యోగానికి వచ్చినప్పటికీ సెల్ఫోన్ల ద్వారా వారి వ్యాపారాల, కుటుంబ సమస్యలకు పాఠశాల సమయాన్ని వృధా చేస్తున్నారని ఫిర్యాదులు అందినట్లు ఈ సమావేశంలో చర్చకు వచ్చిందని కావున ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలంటే ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత సమస్యలను పాఠశాల సమయంలో పక్కకు పెట్టి విద్యార్థులపై వారి యొక్క చదువుపై దృష్టి ఉండాలంటే ఇదొక్కటే మార్గమని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఘనంగా నిసార్, ఇమ్రాన్ ల స్మారక ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్..!





**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి..!!**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఇటీవల ఏప్రిల్ 20వ తేదీన జెన్ కో గ్రౌండ్ లో రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి- పోచం గార్ల సహకారంతో వారి చేతులమీదుగా ప్రారంభమైన, నిసార్, ఇమ్రాన్ గార్ల స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నేడు ఘనంగా ముగిసింది... మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు... మ్యాచ్ ప్రారంభం నుండి మొత్తం 32 టీం లు పాల్గొనగా, తుది పోటీలో రఘు 11 టీం మరియు ప్రకాశ్ జిడికె టీం జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ప్రకాశ్ జిడికే జట్టు విజయం సాధించింది...

**మ్యాచ్ అనంతరం విన్నర్ టీం కి 25000/ - రూపాయలు మరియు రన్నర్ టీం కి 15000/- రూపాయలని విజేతలకు అందజేశారు...ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ**

"క్రీడలు మన జీవితంలో ఒక భాగంగా మారాలి అన్నారు ఇవి శారీరకంగా కాదు, మానసికంగా కూడా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించడం అభినందనీయం అని, ఈరోజు జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ద్వారా క్రీడాకారులు ఎంతో మంచి ప్రతిభ చూపారని అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభని వెలికితీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు బలమైన వేదికలు అవుతాయన్నారు...

ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వంగా గానీ, సంఘస్థాయిలో గానీ మరింతగా ప్రోత్సహించాలన్నారు. విజేతలు మాత్రమే కాదు, పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులే అన్నారు. విజయం ఓటములు క్రీడల్లో సహజం, కానీ వాటి ద్వారా నేర్చుకునే పాఠాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయన్నారు... ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఊరగొండ అపర్ణ,క్యాతం వెంకటరమణ,పిడుగు కృష్ణ, ముసుకుల భాస్కర్ రెడ్డి,కోమల మహేష్,మచ్చ విశ్వాస్,తోట కుమారస్వామి,సిలువేరు అంజి జక్కుల నరహరి,ఐత పవన్ దెబ్బట కమల్,బుసిపాక సంతోష్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు....

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆత్మీయులు వారే పార్టీకి బలం

**కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీనీ నమ్ము కున్న కార్యకర్తలకు న్యాయం**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి పట్టుదలతోనే అధికారంలోకి రావడం జరిగింది అని గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలకు గుర్తించి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలని అదేవిధంగా వారికి అండగా ఉంటామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి తెలిపారు.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల వల్లనే నేను ఇక్కడ మీ ముందు ఎమ్మెల్యే గా ఉన్నానని.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేసి నా గెలుపునకు కృషి చేశారని.30 సంవత్సరాల తర్వాత ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది మీ వల్లనే గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్ని ఇబ్బందులూ పెట్టిన, ఎన్ని కేసులు పెట్టిన మీరు మొక్కవొని విశ్వాసంతో పార్టీ గెలుపునకు కృషి చేశారని.అలాంటి కార్యకర్తల సంక్షేమం,వారి బాగోగుల కోసం, వారి కుటుంబ బాగోగుల కోసం నేను ఎల్లవేళలా పని చేస్తానని.ఏ అర్ధరాత్రి అయిన సరే కార్యకర్త ఆపదలో ఉన్నాడంటే వారి కోసం నేను అందుబాటులో ఉన్నాను, ఇక మీదట కూడా ఉంటానని.అలాగే ప్రతి ఒక్క కార్యకర్త కూడా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారికి అర్థం అయ్యే విధంగా చెప్పాలని.ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తున్నారని.ముందు ముందు స్థానిక సంస్థల ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ కూడా గ్రామాలలో సమన్వయంతో పని చేసి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి ఈ సారి కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేసి మల్ల ఒక సారి కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో చూపాలని వారిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ కాలనీకి శాశ్వత విద్యుత్తు కేటాయించాలని కలెక్టర్ వినతి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీకి శాశ్వత విద్యుత్ కేటాయించాలని నాగర్ కర్నూల్ లో ని కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రస్తుతం లబ్ధిదారులు కొండ్లు తగిలించుకొని నివాసం ఉంటున్నారని వర్షాకాలం సమీపిస్తున్న వలన ఈదురు గాలులకు వైర్లు తెగిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అదేవిధంగా ఫ్యాన్లు బల్బులు టీవీలు కాలిపోయే అవకాశం ఉన్నందున విద్యుత్తు మీటర్లు,ప్యానెల్ బోర్డులు, ట్రాన్స్ఫార్మర్లు సాంక్షన్ చేయించి విద్యుత్ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలని మరియు డబల్ బెడ్ రూమ్ ల వద్ద సిసి రోడ్లు వేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.కలెక్టర్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ ఈ తో మరియు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారితో వెంబడే మాట్లాడటం జరిగినది వారం లోపల పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మరియు డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బి. ఆంజనేయులు కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షులు కృష్ణవేణి సహాయ కార్యదర్శి సాయిబాబా పద్మ, మరియు కిరణ్ చారి,చంద్రయ్య బాలస్వామి నాగరాజు కృష్ణ, రాజు లావణ్య, నవనీత, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.


## రమణారెడ్డి మరణం బాధాకరం ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతల రమణారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఆయన నివాసంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని నివాసానికి రమణారెడ్డి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం నివాళులు అర్పించి రమణారెడ్డి మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు వారి వెంబడి ఉండి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## మృతురాలు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందజేత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం బెక్కర గ్రామంలోని ముడి వెంటి బాలమ్మ భర్త శ్రీశైలం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.

మృతురాలు వివరాలను బెక్కర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,బెక్కర గ్రామ నాయకులు పరశురాములు, వీరయ్య,కేశవులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ చేన్న కేశవ స్వామి గుడి నిర్మాణానికి 150 సిమెంటు బస్తాలు అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామ పంచాయతీ లోని శ్రీ చెన్న కేశవ స్వామిగుడి నిర్మాణం కోసం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుడి నిర్మాణం కోసం 150 బ్యాగుల సిమెంట్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా పూర్తి నిర్మాణం కోసం సిమెంట్ ఇవ్వడం జరిగింది.గుడి నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కి గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమయ్య ,కేశవులు, రవి, మహేష్ ,ఆంజనేయులు, చెన్నయ్య ,మల్లేష్ చిన్నయ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉదయంనడకే ఉరితాడు అయింది

**బైకు ఢీకొని మహిళ మృతి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఉదయపు నడకకు వెళ్తుండగా బైకు ఢీకొని ఓ మహిళ మరణించిన సంఘటన వనపర్తి టౌన్ నర్సింగాయపల్లిలో చోటు చేసుకుంది.పోలీసుల సమాచారం మేరకు రాకాసి సుగుణమ్మ(62), రాకాసి అనసూయమ్మ వీరితో పాటు మరి కొంతమంది కలిసి ప్రతి రోజూ ఉదయపు నడక కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైపు వెళుతుండేవారు. రోజు లాగే సోమవారం సుగుణమ్మ తో పాటు అనసూయమ్మ కలసి రోడ్డుకు ఎడమ ప్రక్కన పోతుండగా వెనక నుంచి షేక్ ఖాజా తన బైక్ తో అతి వేగంగా, అజాగ్రత్తగా వెళ్ళి సుగుణమ్మను ఢీ కొట్టగానే ఆమె కింద పడింది.వెంటనే అదే సమయంలో వెనక వైపు నుంచి ఒక గుర్తు తెలియని బైకు అతివేగంగా వచ్చి కింద పడిన సుగుణమ్మ పై వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయిందని ఆమెతో పాటు వెళుతున్న అనసూయమ్మ రెండు మోకాళ్ళకు గాయాలు తగిలాయి. పోస్టుమార్టం అనంతరం మృతురాలు సుగుణమ్మని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. మృతురాలి భర్త రాకాసి ప్రతాపరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తుంది

**నిబంధనల ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాల అమలు.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ.**

**నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక**

**చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**

**మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక.**

**పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి మే 05:-** ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

**భూభారతి**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ - బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

**రాజీవ్ యువ వికాసం**

రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్లు పొందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు

**ధాన్యం కొనుగోలు**

గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, ఇప్పటివరకు ఐదువేల మెట్రిక్ టన్నుల సన్న రకం దానం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి డిఫాల్ట్ లేని 105 రైస్ మిల్లులకు ముందుగా ధాన్యం కేటాయింపులు చేశామని రైస్ మిల్లర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూస్తున్నామని అన్నారు. గత వాన కాలంలో ఒకేరోజు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుతం రెగ్యులర్ గా 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని, యాసంగి పంటలో ఉత్పత్తి బాగా వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం వస్తుందని, నాణ్యత ప్రమాణాలు ఉన్న చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా బీహార్ నుంచి రప్పించామని అన్నారు. అకాల వర్షాలు కురిస్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు**

పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేసామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎక్కడైనా అనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్లు తెలిస్తే వెంటనే వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం తెలిపారు

# 72 మిస్ వరల్డ్ పోటీలుకు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చూసుకొంటోంది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల గురించి సెలబ్రిటీలు, స్పోర్ట్సు స్టార్లతో ప్రచారం చేయిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ జరూర్ ఆనా' అంటూ తెలంగాణ స్పోర్ట్సు స్టార్ పీవీ సింధూ చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో భారతదేశం అందం, సంస్కృతి, ఐక్యతతో కూడిన ఈ ప్రపంచ వేడుక కోసం ఉత్సాహాన్ని పంచుకుందాం రండి తెలంగాణకు అంటూ పీవీ సిందూ పిలుపునిచ్చారు.హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన 72 మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించబోతోంది. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. నగరాని చేరుకుంటున్న ముద్దుగుమ్మలకు తెలంగాణ పర్యాటకశాఖ పూర్తి సాంప్రదాయ పద్ధతితో ఆహ్వానం పలుకుతోంది.




**నగరానికి చేరుకుంటున్న అందగత్తెలు**

దరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చకచక చేస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఇప్పటికే పలు దేశాలకు చెందిన బామలు హైదరాబాద్‌లో వాలిపోయారు. అయితే సోమవారం మరో మూడు దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ రానున్నారు. ఇవాళ పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ రానున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో స్వాగతం పలికేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఈ పోటీల కోసం పోర్చుగల్‌కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహా అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్‌లు సోమవారం హైదరాబాద్ చేరుకోనున్నారు. అయితే మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కోన్డియయుజ్య పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్‌లు ఇప్పటికే హైదరాబాద్‌కి చేరుకున్నారు.

## శ్రీ తేజను పరామర్శించిన అల్లు అరవింద్

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, బన్నీ వాసు పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కిమ్స్ ఆస్పత్రి నుంచి ఇటీవలే డిశ్చార్జ్ అయిన శ్రీతేజ్ ప్రస్తుతం ఏషియన్ ట్రాన్స్‌కేర్ రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం కుదుటపడేందుకు వైద్యులు అన్నీ చర్యలు చేపట్టారు. తమను ఇంకా గుర్తు పట్టడం లేదని శ్రీతేజ్ తండ్రి తెలిపారు. తాజాగా.. శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్, బన్నీ వాస్.. అతని ఆరోగ్యం కుదుటపడి మామూలుగా మారే వరకూ అండగా ఉంటామని.. భవిష్యత్తులోనూ శ్రీతేజ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. శ్రీతేజ్ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి అందరి పిల్లల మాదిరిగానే స్కూల్‌కు త్వరగా వెళ్లాలని ఆకాంక్షించారు.శ్రీతేజ్ ఆస్పత్రిలో చేరినప్పటి నుంచీ అల్లు అర్జున్, బన్నీ వాస్ నిరంతరం అతని యోగ క్షేమాలను తెలుసుకుంటూనే ఉన్నారు. ఆస్పత్రి ఖర్చులు సహా, అతని కుటుంబానికి అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకి అండగా ఉండేందుకు అల్లు అర్జున్ సైతం సిద్ధంగా ఉన్నట్లు బన్నీ టీం తెలిపింది. గతేడాది డిసెంబర్ 4న 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. అల్లు అర్జున్ చూసేందుకు భారీగా ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఇదే సమయంలో సినిమా చూసేందుకు వెళ్లిన దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన భాస్కర్, అతని భార్య రేవతి, కుమారుడు శ్రీతేజ్ తొక్కిసలాటలో చిక్కుకున్నారు. రేవతి మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి ఆస్పత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతూనే ఉన్నాడు. క్రమంగా కోలుకుంటూ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వైద్యులు డిశ్చార్జ్ చేయగా.. రీహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించారు. ఇక్కడ చికిత్సతో పాటు ఫిజియోథెరపీ అందిస్తున్నారు.తమను గుర్తు పట్టడం లేదని తాజాగా శ్రీతేజ్ తండ్రి మీడియాకు చెప్పారు. తన చెల్లి ఆస్పత్రికి వచ్చి మాట్లాడుతున్నా శ్రీతేజ్ స్పందించడం లేదని వాపోయారు. శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి పుష్ప 2 టీం, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లభించిందని చెప్పారు.

## బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్ర్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కోహెడ :** కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. బస్వాపూర్ సెంటర్ లో గన్ని బ్యాగ్ లు తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట్ల డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి :** 32 వ వార్డుకు చెందిన డా" ఏషమొని రవి కుమార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది . విషయం తెలుసుకొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.వనపర్తి పట్టణం 28 వ వార్డుకు చెందిన గుడి బండ ఎల్లా రెడ్డి ( రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్) రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.మాజీ మంత్రి వారి ఇంటికి వెళ్లి పులమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి గులం ఖాదర్ రవి ప్రకాష్ రెడ్డి చిట్యాల రాము వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల ఉపాధి హామీ కూలీలు




## అప్రమత్తంగా ఉండాలి..

### హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

**జమ్మికుంట :** వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణగ్రతలు పెరగటం వలన ఉపాధి హామీ కూలీలు మరియు వ్యవసాయ కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కావున ఉపాధి హామీ కూలీలు అప్రమతంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి, అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని పెద్ద వావిలాల గ్రామములోని పెద్ద చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ,ఉపాధి హామీ కూలీలకు మరియు వ్యవసాయ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పారు. వడదెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం మరియు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం రమ , ఆశా కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు...

## వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల



# స్పోర్ట్స్ డ్రామాలో సుహాస్.. తమిళంలో అరంగేట్రం

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ తదితర సినిమాలతో ఆకట్టుకున్న హీరో సుహాస్.. ఇప్పుడు తమిళ చిత్రసీమలోనూ అడుగుపెట్టాడు. సూరి హీరోగా నటిస్తున్న ఓ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా రిలీజ్ చేశారు. సూరి, మహిమ నంబియార్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా మండాడీ. ఇందులో తెలుగు నటుడు సుహాస్ కీలక పాత్ర చేస్తున్నాడు. లుంగీ, నెరిసిన జుట్టుతో సునామీ రైడర్స్ ?అనే జెర్సీతో కనిపించాడు. ప్రతినాయక పాత్రలా అనిపిస్తోంది. మతిమారన్ దర్శకుడు కాగా త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు.




# ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ జాక్ మూవీ

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 8వ తేదీన ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ ఎక్స్ ఖాతాలో తాజాగా పోస్ట్ పెట్టింది. డీజే టిల్లుతో యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ ఆ తర్వాత టిల్లు స్క్వేర్ మూవీతో మరో హిట్ అందుకున్నాడు. ఈ రెండు సినిమాల తర్వాత సిద్ధు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం జాక్ బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేశాడు. బేబి సినిమాతో అదిరిపోయే క్రేజ్ సంపాదించిన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. కథ గురించి: జాక్ అలియాస్ పాబ్లో నెరోడా (సిద్ధు జొన్నలగడ్డ) చాలా తెలివైన కుర్రాడు. చిన్నప్పటి నుంచి ఏవోవో కావాలని కలలు కంటుంటాడు. కానీ ఏది కూడా రూల్ ప్రకారం చేయడు. తనకంటూ ఒక సేఫరేట్ స్టయిల్ పెట్టుకుంటాడు. తనకి సాధారణమైన పని చేయడం ఇష్టం వుండదు. 'రా' ఏజెంట్ కావాలని అనుకుంటాడు. ఇంటర్వ్యూకి వెళ్తాడు. అయితే జాబ్ వచ్చేలోపే దేశాన్ని కాపాడే ఓ మిషన్ లో భాగంగా ఉగ్రవాదులు వెంటపడతాడు. తీవ్రవాదిని వెదుక్కుంటూ నేపాల్ వెళ్తాడు. తర్వాత ఏం జరిగింది? ఈ కథలో మనోజ్ (ప్రకాష్ రాజ్), రెహ్మాన్ (రాహుల్ దేవ్), ఆఫ్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? చివరి జాక్ మిషన్ సక్సెస్ అయ్యిందా లేదా? అనేది మిగతా కథ.

# సెంచరీ కొట్టిన అర్జున్ సర్కార్




'హిట్3: ది థర్డ్ కేస్' వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. కేవలం నాలుగురోజుల్లోనే ఈ రికార్డ్‌ను సాధించడంతో నాని ఫ్యాన్స్‌లో మరింత ఉత్సాహం పెరిగింది. మొదటిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టిన ఈ మూవీ ఆ తర్వాతి రోజుల్లో కూడా జోరు పెంచింది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి పెద్దగా పోటీ లేకపోవడం ఆపై సినిమా పట్ల పాజిటివ్ టాక్ రావడంతో థియేటర్స్ వద్ద అర్జున్ సర్కార్ సందడి చేస్తున్నాడు. హిట్3 వంద కోట్ల క్లబ్‌లో చేరిందని తాజాగా ఒక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం మే 1న విడుదలైంది. ఈ చిత్రంలో శ్రీనిధీ శెట్టి హీరోయిన్‌గా నటించారు. హిట్3 సినిమా కేవలం నాలుగురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 101 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు ప్రకటించారు. నాని కెరీర్‌లో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా దసరా (రూ.120 కోట్లు) ఉంది. మరో వారంలోపే ఆ రికార్డ్‌ను సులువుగా హిట్3 చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు నాని కెరీర్‌లో వంద కోట్ల క్లబ్‌లో ఉన్న సరిపోదా శనివారం రూ.101 కోట్లు, ఈగ రూ. 100 కోట్లు చిత్రాలు ఉన్నాయి. ఇప్పుడు హిట్3 నాలుగో చిత్రంగా రికార్డ్? క్రియేట్ చేసింది. హిట్3 విడుదల సమయంలో సూర్య 'రెట్రో', హిందీలో అజయ్ దేవగణ్ 'రైడ్ 2' చిత్రాలు మే 1న థియేటర్లలోకి వచ్చాయి. వాటిలో ఏదీ పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. కానీ, హిట్3 మూవీలో కాస్త వయెలెన్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ నాని అద్భుతమైన నటనతో దుమ్మురేపాడు. ఈ మూవీకి నిర్మాత కూడా నానినే కావడం విశేషం. త్వరలో 'ప్యారడైజ్' షూటింగ్‌లో నాని జాయిన్ అవుతాడు. ఆ తర్వాత సుజీత్‌తో సినిమా చేస్తాడు. ఇదే కాకుండా మెగాస్టార్ చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల చిత్రానికి నిర్మాత కూడా నానినే. ఇలా నాని లైనప్ స్ట్రాంగ్ గా ఉంది.



# పెద్దిలో రామ్ చరణ్ షాట్‌ని రీక్రియేట్ చేసిన డీసీ.. అదిరిపోలా?

రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలలో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు. అయితే ఈ మూవీని వచ్చే ఏడాది రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల మూవీ నుండి గ్లింప్స్ విడుదల కాగా, ఇందులో రామ్ చరణ్ క్రికెట్ షాట్ అయితే ఓ రేంజ్‌లో ఉంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు ఏ స్థాయిలో ఊహించుకున్నాడో.. అతని విజన్ ఏంటో ఒక్క ఫస్ట్ షాట్‌తోనే అర్థమైపోయింది. గ్లింప్స్ రిలీజ్ అయిన తర్వాత నుండి ఆ షాట్‌ని చాలా మంది అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న చిన్న టోర్నమెంట్స్‌లోనే కాక ఇప్పుడు ఐపీఎల్ జట్టు డీసీ తమ ప్రమోషన్‌లో కూడా వాడుకోవడం విశేషం. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో డీసీ టీమ్ ఓ వీడియో విడుదల చేయగా, ఇది ఎంతగానో ఆకట్టుకుంది. 'పెద్ది' సినిమా గ్లింప్స్ ఆడియోతో ఈ వీడియోను ఎడిట్ చేయగా, ఇందులో రామ్‌చరణ్ కొట్టిన షాట్‌ను ఢిల్లీ ఆటగాడు సమీర్ రిజ్వీ రీక్రియేట్ చేసి చూపించాడు. దీన్ని ఢిల్లీ క్యాపిటల్స్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా పెద్ది టీమ్ రీట్వీట్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో కూడా ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం వీడియో అయితే నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఈ రోజు జరిగే మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చాలా కీలకం. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిందే. ఓడితే మాత్రం ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎస్‌ఆర్‌హెచ్ తప్పుకున్నట్టే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com